సూర్య
17వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 20, జనవరి 2024 పేజీలు - 8

# భారత రాజ్యాంగ పుస్తక బహూకరణ



## ప్రసన్న కుమార్

**నల్లగొండ జిల్లా బ్యూరో**

తెలంగాణ రాష్ట్ర లెజిస్లేచర్ సలహాదారులుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రసన్న కుమార్ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శుక్రవారం శాసనమండలి ప్రాంగణంలోని తన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి ప్రసన్న కుమార్ భారత రాజ్యాంగాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా "నరసింహా చార్యులు", తదితరులు పాల్గొన్నారు.

# 20, 21 తేదిలలో ఓటరు నమోదు ప్రక్రియ



## – కలెక్టర్ హనుమంతు కే.జెండగే

భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమములో భాగంగా ఈనెల 20,21 తేదిలలో జిల్లాలోని అన్ని పొలింగ్ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని,అర్హత కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోద్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ప్రకటనలో తెల్పారు.

# రైస్ మిల్లులను తనిఖీ చేసిన ఆదనపు కలెక్టర్ ఏ.భాస్కర రావు



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏం.హాస్కర్‌రావు భువనగిరిలోని వినోద రైస్ మిల్లును తనిఖీ చేసి సిఎంఆర్ పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాటలాడుతు ప్రభుత్వం మిల్లర్లకు ప్రభుత్వ నిర్దేశించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

# జిల్లాలో దొంగతనాల నియంత్రణ చర్యల పై ప్రత్యేక బృందాల ఏర్పాటు

## జిల్లా ఎస్పీ చందనాదీప్తి



**నల్లగొండ జిల్లా బ్యూరో**

జిల్లాలో దొంగతనాల నియంత్రణ కొరకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారి ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో, షాపుల్లో సిసిటివి కెమెరాలు అమర్చుకోవాలని ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలికపై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో, షాపులలో,ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. జైలు నుండి విడుదల అయిన నిందితుల పైన జెఆర్ఎంఎస్(జైల్ రిలీజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా ప్రతీ నేరస్తుని కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. మీ విలువైన బంగారం, నగలు బ్యాంక్ లాకర్‌లలో బద్రపరచుకోవాలని, మీ యొక్క ఇంటి డోర్‌కి సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ, గ్రామీణ ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ లు నిఘా ఏర్పాటు చేస్తారన్నారు. మీ యొక్క ఇంటికి, షాపులు, కాలనీలు, పరిసరాలు, షాపింగ్ మాల్స్ పై క్వాలిటీ కెమెరాలు, రాత్రి వేళల్లో కనిపించే విధంగా(నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీకు ఎవరిపైనా అనుమానం ఉన్న, అపరిచిత వ్యక్తుల సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియపరచాలన్నారు. నేరస్తులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు, స్క్రూడ్రైవర్ లాంటి ఇతర పరికరాలను దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మీ ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలన్నారు. మీ ఇంటి వద్ద వృద్ధులు, మహిళలు, పిల్లలు ఉన్న సమయంలో "అపరిచితులు" వచ్చి చెప్పే సమాచారం నమ్మకూడదని చెప్పారు. మీ కాలనీ వాసులు "గస్తీ" తిరగడానికి కనీసం 25-40 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద, దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించాలన్నారు. మీ సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను, డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాల నివారణకు సహకరించాలన్నారు.

# ఓటరు నమోదుకు స్పెషల్ క్యాంపెయిన్

## జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి






**నల్లగొండ జిల్లా బ్యూరో**

ఓటరు నమోదుకు ఈ నెల 20.01.2024, 21.01.2024 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ కార్యక్రమము జిల్లా వ్యాప్తముగా నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి తెలిపారు. శుక్రవారం నాడు హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఎన్నికల అధికారులతో కలిసి ఓటర్ నమోదు, పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 18 సంత్సరాలు నిండి ఓటరుగా నమోదు కాని వారు ఓటరు జాబితాలో పేరు నమోదుకు, చిరునామా తదితర సవరణల గురించి జిల్లాలో రెండు రోజులపాటు స్పెషల్ క్యాంపెయిన్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ గురించి జారీ చేసిన షెడ్యూల్లో భాగంగా ఈ నెల 20, 21 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. బూత్ లెవెల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితా సంబంధిత ఫారం (6,8) లతో రెండు రోజులపాటు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఓటరు నమోదుకు, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రానికి మార్పు, సవరణలు ఇతర అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని 18 సంవత్సరమలు నిండిన యువతి, యువకులు సద్వినియోగము చేసుకోవలసినదిగా తెలియజేయనైనది. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, శ్రీరాములు, దామోదర్ పాల్గొన్నారు.

# అధికారులు సమన్వయంతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి

**నల్లగొండ జిల్లా బ్యూరో**

గ్రామీణ ప్రాంతాల్లో ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలో మిషన్ భగీరథ శాఖ కార్యకలాపాలు, పథకాల అమలు గురించి ఇంజనీరింగ్ అదికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్లు చెన్నారెడ్డి, లలిత, ఎస్.ఈ లు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాపారావు, వంశీకృష్ణ, లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### విద్యుత్‌శాఖ 327 యూనియన్ ఐఎన్‌టిసి

## డైరీ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః విద్యుత్ శాఖ 327 యూనియన్ ఐఎన్‌టిసి జిల్లా సర్కిల్ ఆద్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో ఎమ్మెల్యే కుంభంను కలసి యూనియన్ డైరీని ఆవిష్కరింపజేసారు. ఈ కార్యక్రమములో రీజినల్ ఆద్యక్షులు మోత్కూరి ఐలయ్య,కార్యదర్శి కుసంగి శ్రీనివాస్,డివిజన్ అధ్య కార్యదర్శులు సుంకు సతీష్ రెడ్డి, పర్సింగ్ రావు,ఎర్ర బాలరాజు,రమేష్ కుమార్, అమర్, బాలకృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గోన్నారు.

### భువనగిరి మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల

## కరపత్రంను విడుదల చేసిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి జిల్లాలోని మైనార్టీ గురుకుల పాళశాలలు, కళాశాలలో ప్రవేశ ధరఖాస్తుల కోరకు కరపత్రంను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యంలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు కళాశాలలో ప్రవేశాల కోరకు అర్హులైన విద్యార్ధులు ధరఖాస్తు చేసుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశంను సద్వీరియోగం చేసుకోవాలని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో మరియు కళాశాలలో మంచి ఫలితాలు వస్తున్నాయని,ఉచితంగా భోజన వసతిని కల్పించడం జరుగుతుందని తెల్పారు. వచ్చే విధ్యా సంవత్సరానికి పిబ్రవరి-6వ తేది లోపుల ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో భువనగిరి గురుకుల మైనార్టీ ప్రిన్సిపాల్ గంద్ర శ్రీకాంత్,పేరెంట్స్ కమీటి చైర్మన్ హమీద్ పాషా,వార్డెన్ షానూర్ బాబా,వేదప్రకాశ్,రహమత్ అలీ,మైనార్టీ నాయకులు అబేద్ అలీ,తంగళ్లపల్లి రవికుమార్,పోత్నక్ ప్రమోద్ కుమార్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,బీసుకుంట్ల సత్యనారాయణ,దేవరకొండ నరసింహ చారి,చిక్కుల వెంకటేశ్ పాల్గోన్నారు.
ఫోటోడి03

### దేవరకొండ మైనారిటీ గురుకులలో

## ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

దేవరకొండ, మేజర్‌న్యూస్ ః 2024-25 విద్యా సంవత్సరానికి గాను దేవరకొండ మైనారిటీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ సయ్యద్ సాదిక్ అలీ ఒక పత్రికి ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఖాదర్ మెమోరియల్ ఇంజనీరింగ్ కళాశాలలో గల మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో నూతన అడ్మిషన్లు (మైనారిటీ, నాన్ మైనారిటీ), 6,7,8 తరగతులలో ఖాళీగా ఉన్న మైనారిటీ సీట్ల భర్తీ, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూప్ లలో నూతన అడ్మిషన్ల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ఆధారంగా అవకాశం కల్పించడం జరుగుతుందని, ప్రవేశం కొరకు అర్హులైన మైనారిటీ అభ్యర్తుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1 లక్ష 50 వేల, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల రూపాయలకు మించి ఆదాయం ఉండకూడదు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ నుంచి ఫిబ్రవరి 6వ తేదీ లోగా ఆన్ లైన్‌లో జ్టిఇ:/ఝ్భటజీట్ఠుజ్ఘుజ్చు. ఛిజజ. జౌ8. జ్ఞీ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అడ్మిషన్ల వివరాల కొరకు మీ సేవ కేంద్రాలు, మైనారిటీ గురుకుల పాఠశాలలు, మైనారీట, సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రామ అభివృద్ధి పై సమీక్షా సమావేశం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో పలు సమస్యల పట్ల, గ్రామాభివృద్ధి లక్ష్యంగా సమీక్ష సన్నివేశాన్ని సర్పంచ్ కొమురెల్లి రమా బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమా బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని అంతర్గతరోడ్లు, మంచినీటి సౌకర్యం, గ్రామీణ ఉపాధి హామీ పథకంలోని పనుల పట్ల సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అన్నిరకాల వర్గాల ప్రజలకు అందేవిధంగా ప్రతి ఒక్కరు సహకరించుకోవాలని తీర్మానించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామంలో ప్రజలకు అవసరమైన పనులు చేసేందుకు నిధులు మంజూరుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లం సరిత, ఉపసర్పంచ్ జక్క రాజేందర్ కుమార్ రెడ్డి, వార్డు మెంబర్లు ఈరబోయిన యాదలక్ష్మి, వడ్లకొండ నరసింహ, చిట్యాల లింగస్వామి, కొలిచెల్మి పద్మ, మాజీ ఉపసర్పంచ్ ఈరబోయిన యాదగిరి, గ్రామ నాయకులు కొమురెల్లి బాల్ రెడ్డి, రేసు బుచ్చిరెడ్డి, ఎడమ నర్సిరెడ్డి, మామిడి మల్లారెడ్డి, కారోబార్ వడ్డెబోయిన, వెంకటేశం గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటలో సస్యరక్షణ చర్యల పై విద్యార్థులకు అవగాహన



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : కంది పంటలో సస్యరక్షణ చర్యలపై శుక్రవారం మండలంలోని సింగారెడ్డిపాలెం గ్రామంలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో చదువుతున్న చివరి సంవత్సర వ్యవసాయ విద్యార్థులకు కెవికె సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ వివరించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం కంది పూత మరియు కాయలు ఏర్పడే దశలో ఉన్నదని, కంది చేనులో మారుకా మచ్చల పురుగు, శనగపచ్చ పురుగు పొగాకు, లద్దె పురుగు, ఈగ అషించినట్లు, పురుగులు నష్ట పరిచే విధానం, ఆశించడం వలన కలిగే లక్షణాలు విద్యార్థులకు నేరుగా చూపించి వాటి నివారణకు ఎకరానికి 4 లింగకర్షక బుట్టలను అమర్చుకోవాలని తెలిపారు. ఎకరానికి ఒక సోలార్ దీపపు ఎరను ఏర్పాటు చేసుకోవాలని, ఎకరానికి ఒక లీటరు వేప నూనెతో ఫ్లుబెండమైడ్ 40గ్రా. లేదా నోవల్యూరాన్ 200 మి.లీ లేదా ఇండాక్సకార్బ్ 200 మి.లీ లేదా క్లోరాన్ట్రానిలిప్రోల్ 60 మి.లీ 200 లీటర్ల నీటిలో కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేస్తే ఆ పురుగుల నుండి సమర్థవంతముగా నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు అభిరామ్, దినేష్, నితిన్, సందీప్, మహేష్, మురళి శరత్ పాల్గొన్నారు.

## ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేందుకు తేది. 01-11-2020 నాటికి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీఓ శ్రీరాములు కోరారు. ఫిబ్రవరి 6వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## మిఠాయిల పంపిణీ

### ప్రెస్‌క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారంగుల అంజన్న గౌడ్



### ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్య వేదిక నాయకుడు పంది తిరపయ్య

కోదాడ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కోదాడలో గన్నపురెడ్డి రవిబాబు ఆధ్వర్యంలో స్వీట్లు పంచిపెట్టారు. మిగతా రాష్ట్రాల్లో అదే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవష్కరించాలని ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారంగుల అంజన్న గౌడ్ కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఐక్య వేదిక నాయకుడు పంది తిరపయ్య, రామారావు, బాగ్దాద్, బాజాన్, పాముల భాస్కర్ పాల్గొన్నారు.



## ఆండాలమ్మ ఊంజల్ సేవా ఉత్సవం

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం. 19,46,686.



# పవన్ మోటార్స్ షోరుంను ప్రారంబించిన ఎమ్మెల్యే కుంభం





భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పవన్ మోలర్స్ షోరుంను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి శుక్రవారం ప్రారంబించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటలాడుతు యువత వాణిజ్య రంగంలో రాణించాలని,అందుకు ప్రభుత్వం కూడ ప్రోత్సహిస్తుందని తెల్పారు. ఈ కార్యక్రమములో పవన్ చంద్రారెడ్డి,ప్రమోద్ కుమార్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ఈరపాక నరసింహ,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అద్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# మానవత్వం చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆ వృద్దుడు ఏవరో తెలియదు యాదగిరిగుట్ట పట్టణంలోని తెలంగాణ అమర వీరుల స్థూపం వద్ద ఉండి అక్కడే ఉంటూ బొక్కలు కొరికే చలికి రోడ్డు పక్కన గత వారం రోజులుగా బిక్షాటన చేస్తూ ఉన్నాడు. దీనిని గమనించిన యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఆ వృద్దుడి దగ్గరికి వెళ్లి మందలించాడు. చలికి వణుకుతు కనిపించిన ఆ వృద్దుడిని చూసి చలించి పోయిన కానిస్టేబుల్ అతడిని లేపి ఉదయమే నీళ్ళ బాటిల్ ఇచ్చి టిఫిన్ పెట్టి దగ్గరకు తీశాడు. వృద్దుడిని దగ్గర తీసిన ఆ కానిస్టేబుల్‌ను స్థానికులు అభినందించారు. ఆ వృద్దుడిని అంబులెన్స్‌లో వైద్య చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# కోఆప్షన్ నెంబర్ పదవికి రాజీనామా

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిషత్ కో ఆప్షన్ నెంబర్ పదవికి రాజీనామా చేసినట్లు మండల పరిషత్ కోఆప్షన్ నెంబర్ మహమ్మద్ అలీ అబ్బాస్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల పరిషత్‌లో ఫోటో కాల్ పాటించకపోవడం పట్ల, మండల పరిషత్ నిధుల



కేటాయింపు విషయంలో శిలాఫలకాలలో పేర్లు పెట్టకపోవడం, మండల సర్వసభ్య సమావేశానికి పిలవకపోవడం పట్ల నాకు తగిన ప్రాధాన్యత లభించకపోవడంతో ఈ పదవికి రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నిసార్లు ఎంపీడీవో దృష్టికి తీసుకుపోయిన ప్రయోజనం లేకపోయిందని, మండల పరిషత్ అధ్యక్షురాలు చెప్పినట్టే ఎంపీడీవో వింటుందని అన్నారు. నా రాజీనామ పత్రాన్ని స్వయంగా నేనే మండల అభివృద్ధి అధికారికి అందజేయడం జరిగిందని వారు తెలిపారు.

# ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః గరిగేపల్లి మండలం గడ్డిపల్లి వైపు నుండి ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నదని నమ్మదగిన సమాచారం మేరకు పొనుగోడు క్రాస్ రోడ్ గరిడేపల్లిలో వాహన తనిఖీ చేస్తుండగా ఒక డిసిఎం, టిఎస్05 యుఎఫ్ 6431గల వాహనం అనుమానస్పందంగా రాగా దానిని ఆపి తనిఖీ చేయగా దానిలో 24 క్వింటాల ప్రజా పంపిణీ బియ్యం గడ్డిపల్లి నుంచి తరలిస్తున్నట్లు సమాచారంతో పట్టుబడి చేసి అట్టి డిసిఎం వాహనం డ్రైవరు జిల్లపల్లి సంజీవపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుదుందని ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఇట్టి తనిఖీలో ఎస్ఐతో పాటుగా సిబ్బంది నగేష్, యువరాజులు పాల్గొన్నారు.

# డయాలసిస్ రోగులకు ఉచిత సేవలు

## డిప్యూటీ డైరెక్టర్ జె.శ్రీనివాసరావు ఐసిఎంఆర్ ఎన్ఐఎన్ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధుల సమస్యల పై అవగాహన




మునుగోడు, మేజర్‌న్యూస్ : కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులకు డయాలసిస్ సేవలు ఉచితంగా చేయబడునని ఐసిఎంఆర్ ఎన్ఐఎన్ డిప్యూటీ డైరెక్టర్ జె.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్మకన్నే గ్రామంలో ఐసిఎంఆర్ ఎన్ఐఎన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో కిడ్నీ సంబంధిత వ్యాధులపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే బిపి, షుగర్ వ్యాధులతో బాధపడే వారు కూడా రక్త నమూనా పరీక్షలు తీసుకొని వారికి సరియన చికిత్స చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్మకన్నే సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ ఎస్.సాయి ప్రకాష్, డాక్టర్‌లు హుస్సేన్, ప్రీతి, హిమబిందు, లోకేష్, ఏఎన్ఎం బి.అరుణ, ఆశాలు సరస్వతి, సునీత పాల్గొన్నారు.

# కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకి మైక్ సెట్ బహుకరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కక్కిరేణిలో అగ్రికల్చర్ ఎంప్లాయిస్ మిత్రులు ముసోజు నరేష్, బెజ్జంకి శివకుమార్, కన్నెబోయిన నరేష్ సహాయంతో, గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రతి నిత్యం విద్యార్థులకు ప్రార్థన, ఇతర పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడి ఉన్న మైక్ సెట్‌ను, శుక్రవారం పాఠశాలకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కనక సేన, పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గణేష్, యోగితా బాలీ, సామాజిక కార్యకర్త వేముల సైదులు తదితరులు పాల్గోన్నారు.

# ఆర్థిక సాయం అందజేత



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన కృష్ణమాచార్యులు రఘునాథపురం గ్రామ ఆలయ పూజారిగా పని చేస్తూ ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా శుక్రవారం గ్రామ పెద్దలు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 51 వేల నగదు, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి. మల్లిఖార్జున, ఎం. కృష్ణ, ఎ. శివకుమార్, సీహెచ్ రాజేశ్వర్, సీహెచ్ లక్ష్మణ్, యాదగిరి, గణేష్, బి. పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘూతానికి గురైన వానరున్ని రక్షించిన కారోబార్



నూతనకల్, మేజర్ న్యూస్ : విద్యుత్ ఘూతానికి గురై స్పృహ కోల్పోయిన వానరున్ని సిపిఆర్ పద్ధతిని ఉపయోగించి రక్షించిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నకిరేకంటి శంభయ్యా గ్రామపంచాయతీ కారోబార్ గా నిర్వహిస్తున్నారు. కాగా గ్రామంలో విద్యుత్ తీగల కు తగిలిన వానరం ఒక్కసారిగా స్పృహ కోల్పోవడం చూశాడు. వెంటనే స్పందించి వానరుని దగ్గరికి చేరుకొని సిపిఆర్ పద్ధతిని ఉపయోగించి వానరుని శరీరాన్ని మర్ధన చేశాడు. వానరునికి నీటిని త్రాగించి ఫలాలను అందించి దాని ప్రాణాలను కాపాడి మిగతా వానార్లలో వదిలాడు. ఆపదలో ఉన్న జంతువు పట్ల మమకారాన్ని చూపించి దాని ప్రాణాలను కాపాడిన కారోబార్‌ను సర్పంచ్ తీగల కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి గ్రామస్తులు ప్రశంసించారు.

## పాశం బాస్కర్‌ను సన్మానించిన చింతల రామచందర్



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ః యాదాద్రిభువనగిరి జిల్లాకు నూతనంగా బిజెపి జిల్లా అధ్యక్షులుగా భువనగిరి పట్టణానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులుపాశం భాస్కర్‌ను నియమించిన సందర్బంగా నల్లగొండలో జరిగిన ఎంఎల్‌సి సన్నాహక సమావేశంలో చింతల రామచందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సాశం భాస్కర్ మాటలాడుతు జిల్లాకు తన సేవలను ఉపయోగించుకోవడం తనకు చాలా సంతోషం అని,రానున్న పార్లమెంట్ ఎన్నిలలో పార్టి అభ్యర్ధి గెలుపుకు అందరిని కలుపుకుని కృషి చేస్తానని తెల్పారు. తనకు సహకరిస్తున్న వారందరికి ధన్యవాదంలు తెల్పారు.

## దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా యెకుల అంబెడ్కర్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా మల్లేపల్లి మండలం చింతకుట్ల గ్రామం, దేశ్ముక్ కుంట కు చెందిన యెకుల అంబెడ్కర్‌కు దేవరకొండ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శి నియామక పత్రాన్ని అందజేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్, టీపీసీసీ సభ్యులు రైతు సహకార సంఘం మల్లేపల్లి చైర్మెన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి. యెకుల అంబెడ్కర్ మాట్లాడుతూ జానారెడ్డి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి వర్యులు వెంకట్ రెడ్డి, తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యత అప్పగించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు రాజారమేష్, నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సభ్యులకు అందరికి పేరు పేరునా నా ప్రత్యేక ధన్యవాదములు అని తెలిపారు.

## భేటీ బచావో... బేటి పడావో ర్యాలీ

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః బేటీ బచావో.. బేటీ పడావో అనే నినాధంతో మండలం లోని అంబరీపేట, వంగమర్తి గ్రామాలలోని పాఠశాల విధ్యార్ధులతో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. జాతీయ బాలిక వారోత్సవాల సందర్భంగా జనవరి 19 నుంచి 24 వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్ పాల్గోన్నారు.



## బిజెపి గూటికి రిక్కల ఇంద్రసేనారెడ్డి

### తిరిగి భాజపాలో చేరుతారని సాగర్ నియోజకవర్గంలో జోరుగా ప్రచారం



హాలియా, మేజర్‌న్యూస్ : బిజెపి మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్, హాలియాకు చెందిన రిక్కల ఇంద్రసేనారెడ్డి తిరిగి బిజెపిలో చేరనున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారత జనతా పార్టీ నుంచి నాగార్జునసాగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎమ్మెల్యే టికెట్ కోసం రిక్కల ఇంద్రసేనారెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. కానీ ఆ పార్టీ అధిష్టానం బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి సతీమణి కంకణాలు నివేత రెడ్డికి టికెట్లు కేటాయించింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఇంద్రసేనారెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఇంద్రసేనారెడ్డి ఏ పార్టీలో చేరలేదు. గత 20 ఏళ్లుగా మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీలో ఇంద్రసేనారెడ్డి కీలక లీడర్‌గా పనిచేశారు. అనుముల మండలం దివంగత మాజీ ఎంపీపీ రిక్కల అచ్చిరెడ్డి కుమారుడైన రిక్కల ఇంద్రసేనారెడ్డి తండ్రి మరణ అనంతరం ఆస్ట్రేలియాలో ఉద్యోగం వదిలి తండ్రి వారసత్వంగా కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇంద్రసేనారెడ్డి కృషి చేశారు. ఆ తర్వాత మాజీ మంత్రి జానారెడ్డికి, ఇంద్రసేనా రెడ్డి కి మధ్య వచ్చిన మనస్పర్ధల కారణంగా ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై ఇంద్రసేనారెడ్డి భారతీయ జనతా పార్టీలో చేరారు. 2021లో జరిగిన సాగర్ ఉప ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి ఇంద్రసేనారెడ్డి కీలకంగా పని చేశారు. పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించారు. కానీ ఇటీవల జరిగిన సాధారణ శాసనసభ ఎన్నికల్లో ఇంద్రసేనారెడ్డి నాగార్జునసాగర్ అసెంబ్లీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు. చివరి నిమిషంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి సతీమణి కంకణాల నివేదిత రెడ్డికి ఇవ్వడంతో తీవ్ర మనస్థాపన గురయ్యాడు. దీంతో భారతీయ జనతా పార్టీకి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత ఇంద్రసేనారెడ్డి బీఆర్ఎస్‌లో చేరుతున్నాడని పుకారు షికార్లు చేసిన ఆయన మాత్రం ఏ పార్టీలో చేరలేదు. హిందూ వాదంతో ముందుకు దూసుకెళ్తున్న బిజెపి పార్టీ, దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను పరిగణలో తీసుకొని ఇటీవల తిరిగి ఇంద్రసేనారెడ్డి బిజెపి గూటికి చేరేందుకు నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. కాగా ఇంద్రసేనారెడ్డిని తిరిగి బిజెపిలోకి చేర్చుకునేందుకు పార్టీ రాష్ట్ర అగ్రనాయకత్వం రంగంలోకి దిగి ఇంద్రసేనారెడ్డితో చర్చలు జరుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరి కొద్ది రోజుల్లోనే రిక్కల ఇంద్రసేనారెడ్డి తిరిగి బీజేపీలో చేరుతారని ప్రచారం జోరుగా కొనసాగుతుంది. ఇంద్రసేనారెడ్డి బిజెపిలో చేరిక విషయం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో చర్చనియంగా మారింది.

## నర్సన్న భీమా కుటుంబానికి ధీమా

### డాక్టర్ మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : నర్సన్న భీమా కుటుంబానికి ధీమా అని, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమవేశనికి ముఖ్య అతిథిగా హాజరై విశ్వకర్మ యోజన అవగాహన నర్సన్న భీమ కుటుంబానికి ధీమా, వికసిత్ భారత్ కార్యక్రమాలపై భువనగిరి మాజీ ఎంపీ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ యోజన రాష్ట్ర కన్వీనర్ భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బంగారపు లింగస్వామి, బిజెపిజిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, బిజెపి మండల అధ్యక్షులు తాటిపాముల శివకృష్ణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, కన్నె కంటి వెంకటేశ్వర చారి, జిల్లా కార్యదర్శి వనం అంజయ్య, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, కో కన్వీనర్ మాడూరి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన తాటిపాముల శేఖర్ గౌడ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్ర రోడ్డు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్ కలిసి గుండ్రంపల్లి నుండి నాగారం వరకు వయా వెల్లంకి మీదుగా, వెల్లంకి నుండి వెలిమినేడు రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందిచి మార్చి బడ్జెట్‌లో ప్రపోజల్ చేస్తారని హామీ ఇచ్చారని, తాటిపాముల శేఖర్ గౌడ్ తెలిపారు.

## హనుమాన్ రైస్ ఇండస్ట్రీ పై చర్య తీసుకోవాలి : సిపిఐ



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల శివారు వట్టిమర్తి గ్రామంలో గల హనుమాన్ రైస్ ఇండస్ట్రీ నుండి విడుదల అవుతున్న వ్యర్థ జలాలను వాయిళ్ళబాయి కుంటలోకి పంపుతున్న మిల్లు యాజమాన్యంపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్ డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు వాయిల్లబాయి కుంటను పరిశీలించడం జరిగింది. ఈ కుంటలోకి హనుమాన్ రైస్ ఇండస్ట్రీ నుండి వ్యర్థ జలాలు కుంటలోకి రావడం వల్ల నీరు కలుషితమై చేపలు చనిపోతున్నాయని, ఈ కలుషిత నీరు తాగిన పశువులు, గొర్రెలు మేకలు అనేక జబ్బులు సోకి మరణిస్తున్నాయని వారి పేర్కొన్నారు. వెంటనే స్థానిక ఎమ్మార్వో, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మిల్లు యాజమాన్యం పైన చర్య తీసుకొని కాలుష్యాన్ని ఎక్స్ అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కుంటను సందర్శించిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బోలుగూరి లింగయ్య, సీనియర్ నాయకులు దేశగాని బాలరాజు, బిక్షం, కురావుల చిన్న వెంకన్న, సత్తయ్య, పి.దేవేందర్ ఉన్నారు.

## ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్‌ను చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయ్యాన్న, జిల్లా సహాయకార్యదర్శి ముప్ప సుఖేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆవుల ఆనంద్, ప్రధానకార్యదర్శి కూరకుల సుధీర్, కోశాధికారి నల్ల నర్సిరెడ్డి,కుటుంభ భరోసా ఇంఛార్జి, దేవనబోయిన సైదులు, మెండే నర్సింహ, నూనె యాదగిరి,కన్నెబొయిన నరేందర్ యాదవ్, గుండాల లింగస్వామి,చిర్రబోయిన రవి,భయ్యా రవి,గంజి వేణు, చాపల సతీష్, మూడుదుడ్ల శ్రీకాంత్,శ్రీధర్, చిర్రబోయిన రమేష్,పంగరెక్క ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎ.ఎన్ డిఫెన్స్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే



భువనగిరి టౌన్, మేజర్‌న్యూస్ ః చదువుతూనే దేశ రక్షణ కోసం శిక్షణను తీసుకోవడం మంచి పరిణామము అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి మున్సిపాల్ పరిదిలోని 4వ వార్డులో మోత్కూర్ రోడ్డుకు పోయే దారిలో ఎ.ఎన్ డిఫెన్స్ అకాడమీ నిర్వాకులు మొగిలిపాక అశోక్ కుమార్,నవీన్ కుమార్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అకాడమీని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్ని ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు విద్యార్దులు చదువతో పాటు దేశ రక్షణకు ఉపయోగపడే విధంగా డిఫెన్స్‌లో శిక్షణ తీసుకోవాడం చాలా మంచి నిర్ణయం అని తెల్పారు. ఈ శిక్షణ కార్యక్రమమును ఏర్పాటు చేసిన నిర్వాకులను అభినందించారు. ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,భువనగిరి ఎంపిపి నరాల నిర్మాల, వలిగొండ ఎంపిపి నూతి రమేష్ రాజు,మున్సిపాల్ కాంగ్రేస్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, మున్సిపాల్ కౌన్సిలర్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ఈరపాక నరసింహ, కాంగ్రేస్ పార్టీ డెలికెట్ సభ్యులు తంగళ్లపల్లి రవికుమార్ ,భువనగిరి మండల సర్పంచులు ఎదునూరి ప్రేమలత మల్లేశ్, ఎల్లంల శాలిని జంగయ్య, కాశపాక అరుణ నరేష్, చిక్కుల వెంకటేశం, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, యాదగిరి, మైలారం వెంకటేశ్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గోన్నారు.

# నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా యెకుల అంబెడ్కర్

## నియామక పత్రాం అందించిన ఎమ్మెల్యే



కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ : దేవరకొండ నియోజకవర్గం యువ జన కాంగ్రెస్ కార్యద ర్శిగా కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామ పరిధిలోని దేశ్ముక్ కుంటకు చెంది న యెకుల అంబెడ్కర్ ను నియమిస్తూన్ తన కు నియామక పత్రాన్ని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ తమ చేతుల మీద అందజేశారు. ఈ సందర్భంగా యెకుల అంబెడ్కర్ మాట్లాడుతూ తనను నియమించడానికి సహకరించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ హెూం శాఖ మంత్రివర్యులు పెద్దలు జానారెడ్డి, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మరియు పౌరా సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్లు భావనలు మరియు సినిమాటోగ్రాఫి మంత్రివర్యులు వెంకట్ రెడ్డి, పిసిసి సభ్యులు, కొండమల్లేపల్లి పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి గార్లకి, మరియు తనపై నమ్మకంతో తనకు ఈ బాధ్యత అప్పగించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్షులు రాజారమేష్, నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెరా హరికృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంషింగ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.

### బిజెపి కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా

# ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలి

## – ఫిబ్రవరి 16న సెక్టోరియల్ సమ్మె

## – గ్రామీణ బంద్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు, మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం దొడ్డి కొమురయ్య భవన్లో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక మైత్రి దినోత్సవం సందర్భంగా జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అవుతున్న రైతులు కార్మికుల సమస్యలు ఏమాత్రం పరిష్కారం కాలేదని ఆరోపించారు భారతదేశ వెలిగిపోతుంది, అచ్చేదిన్ ఆగయా ఆత్మ నిర్భయ భారత్, మేకింగ్ ఇండియా అనే మోసపూరిత నినాదాలు ఇవ్వడం తప్ప జరిగిందేమీ లేదని అన్నారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవినీతి నల్లధనాన్ని తెచ్చి ప్రజలకు 15 లక్షల రూపాయలు అకౌంట్‌లో వేస్తామని మాటలు నీటి మూటలు గానే మిగిలాయని అన్నారు. భారతదేశంలోని సహజ వనరులన్నీ కార్పొరేట్ శక్తుల పరం చేస్తుంది. యోహాత్మకంగా ప్రభుత్వ రంగ సంస్థలలో వందశాతం అమ్మకాల పేరుతో కార్పొ రేట్లకు కట్టబెడుతున్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను నాలుగు కోట్లుగా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపిం చారు. 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తుంది కాంట్రాక్టు విధానం తీసుకువచ్చి కార్మికులను మరింత దోపిడీకి కనీస వేతనం 26000 ఇవ్వడానికి ముందుకు రావడంలేదని ఆరోపించారు కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి నారీ ఐలయ్య కున్ రెడ్డి నాగిరెడ్డిలు మాట్లాడుతూ ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా సెక్టోరియల్ సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం కోసం దశల వారీగా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు జనవరి 20 నుండి ఇంటింటికి ప్రచారం నిర్వహించాలని 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాక్టర్ బైక్ ర్యాలీలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఫిబ్రవరి 16 సమ్మె సందర్భంగా కరపత్రాలు, ప్రజలతో సంతకాల సేకరణ గ్రామ మండల స్థాయిలో రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులతో ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ వీరపల్లి వెంకటేశ్వర్లు బొజ్జ చిన్న వెంకులు ల అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి రైతు మహిళా జిల్లా కన్వీనర్ కందాల ప్రమీల వ్యవసాయ కార్మిక సంఘం మహిళా జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా నాయకులు డబ్బికార్ మల్లేష్, బండా శ్రీశైలం కంబాలపల్లి ఆనంద్ ఎండి సలీం దండంపల్లి సత్తయ్య తిరుపతి రామ్మూర్తి మల్లు గౌతంరెడ్డి జిట్టా నగేష్ నల్ల వెంకటయ్య రాగిరెడ్డి మంగారెడ్డి రొండి శీను పాల్గొన్నారు.

# మంచి నీటి బోరు ప్రారంభం

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : యర్రవరం గ్రామంలో సొసైటీ గోడౌన్ వద్ద మంచి నీటి బోరు ఏర్పాటు పనులను ఎంపీపీ మల్లెల రాణి, జడ్పీటీసీ కృష్ణకుమారిలు ప్రారంభించారు. ఎంపీపీ నిధులతో బోరు ఏర్పాటుచేయిస్తున్నట్లు వివరించారు. సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు, క్షత్రజ్ఞుడు పాల్గొన్నారు.



# నరసన్న భీమా కుటుంబానికి ధీమా

## బూర నరసయ్య గౌడ్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో భారతదేశాన్ని అఖండ భారత్ గా చేయాలని నరేంద్ర మోడీ ప్రయత్నం చేస్తున్నారని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు బురా నరసయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం నాడు చిట్యాల మండల బిజెపి కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై అయన మాట్లాడుతూ లక్ష్మి నరసింహ స్వామి ప్రమాద భీమా ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన గురించి వివరిస్తూ ఒక కుటుంబంలో ఒక వ్యక్తి ప్రమాదానికి గురై చనిపోతే 5 లక్షల బీమా నరసన్న బీమా కుటుంబానికి ధీమా అని తెలుపుతూ, ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా 18 కులవృత్తులకు ఐదు రోజులు నైపుణ్య శిక్షణ ఇస్తూ రూ. 17500/ విలువగల ఆర్థిక సాయం చేస్తూ ఒక లక్ష రూపాయల లోన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియజకవర్గం బీజేపీ గెలిచి నరేంద్ర మోడీ మళ్లీ ప్రధాని చేయడంలో భాగస్వామ్యం అవుతాము దిని కోసం ప్రతి ఒక్క కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా చేయాలని కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బంధారపు లింగస్వామి,నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నరసింహ,కో కన్వీనర్ మాడురి ప్రభాకర్ రావు,భువనగిరి పార్లమెంటు విస్తారక్ అఖిల్ మీర్జా, జిల్లా అధికార ప్రతినిధి చికిలంమెట్ల అశోక్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నబోయిన మహాలింగం, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీను,పట్టణ ప్రధాన కార్యదర్శి గంజి గోవర్దన్, నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్, మహిళా మొర్చా అధ్యక్షురాలు నర్ర మాధవి, మండల పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు బంధు నిధులను వెంటనే విడుదల చేయాలి

## మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్,మేజర్,న్యూస్ః ఆరుగాలం కష్టపడి పండించే పంటకు పెట్టు సహాయంగా అందిస్తున్న రైతు బంధు నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మండల మాజీ రైతు బంధు సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో బొక్క జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రైతులంతా రైతు బంధు ఎప్పుడు ఎప్పుడు విడుదల అవుతుందని ఎదురు చూస్తూన్నారని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు గడుస్తున్న ఇంత వరకు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేధన వ్యక్తం చేశారు. దేశానికే వెన్నుముకలాంటి రైతులను నిర్లక్ష్యం చేయడం సరికాదని మండిపడ్డారు. యాసంగి నాట్లు పూర్తి అయిన కూడా రైతు బంధు నిధులు విడుదల చేయక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే యుద్ధ ప్రాతిపధికన రైతు బంధు నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షాన రైతుల పక్షాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి సెగ తాకేలా గ్రామగ్రామాన నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# బాధితుడికి పందిరి ఫౌండేషన్ ఆర్థిక సాయం

కోదాడ (మునగాల), మేజర్‌న్యూస్ : మునగాల మండలం ముకుందాపురంకు చెందిన దేవరం నర్సిరెడ్డికి వైద్య ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ చైర్మన్ పి నాగిరెడ్డి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, ఎస్ ఎస్ రావు, సర్పంచ్ పి.కళావతి, వార్డు సభ్యులు శ్రీపాల్ రెడ్డి, సైదులు, వెంకటరెడ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సూర్య



# దేవాలయాల పాత పాలకవర్గము రద్దు

## నూతన కమిటీ త్వరలో ఎన్నిక ?

## దేవాలయాల ముందు నోటీసులు అంటించిన గ్రామపంచాయతీ సిబ్బంది

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలోని వేణుగోపాల స్వామి, ఆంజనేయ స్వామి దేవాలయం, కొండపైనున్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతన పాలకవర్గానికి ఎన్నికల నిర్వహణ ఏర్పాటు చేస్తున్నట్లు ఎండోమెంట్ అధికారులు తెలిపారు. అదేవిధంగా పాత పాలకవర్గం రద్దు చేస్తున్నట్లు వారు తెలిపారు.గురువారం వేణుగోపాలస్వామి, వెంకటేశ్వర స్వామి, హనుమాన్ దేవాలయం ముందు నోటీసులు అంటించారు. ప్రభుత్వం మారడంతో పాలకవర్గం కూడా మారుతుందని గ్రామ ప్రజలు అన్నారు. మూడు దేవాలయాలకు ముగ్గురు చైర్మన్‌లతో పాటు, పాలకమండలి సభ్యులు కూడా ఎన్నిక ఉండడంతో ఆశావాహులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో
భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు. కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం.

# దళిత బంధు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి

## పార్టీల మధ్య ఉన్న వైషమ్యాలు దళితులపై రుద్దవద్దు

### దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పాలడగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులు పేదరిక రేఖకు దిగువన ఉన్న దళితులను దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పాలడగు నాగార్జున,తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు ప్రక్రియను ప్రారంభించాలనే డిమాండ్‌తో శుక్రవారం శాలిగౌరారం మండలానికి సంబంధించి దళిత బందుకు ఎంపికైన 270 మంది దళిత బందు బాధితులతో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించడం జరిగింది.

***దళిత బంధు ప్రక్రియను వేగవంతం చేయాలి***

***దళిత బంధు సాధన సమితి జిల్లా కన్వీనర్ పాలడుగు నాగార్జున***

ఈ సందర్భంగా పాలడగు నాగార్జున మాట్లాడుతూ బేష జాలాలకు పోకుండా, పార్టీల మధ్యన ఉన్న వైశ్యమాలను పక్కకు పెట్టి దళిత బందుకు ఎంపిక కాబడిన లబ్ధిదారులకు గ్రౌండ్ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన ప్రక్రియ మొత్తం జరిగిందని విడుదల చేసే నిధులను ఫ్రీజింగ్ చేయడం సరికాదని వారన్నారు.నల్లగొండ నియోజకవర్గంలోని 1050 మందినకి ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వడం జరిగిందని, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలి గౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 270 మందిని దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని వారన్నారు. గ్రామ కార్యదర్శుల,ఎంపీడీవోల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరిగిందన్నారు.ఎన్నికల కోడ్ వచ్చినందువలన యధావిధిగా సాగాల్సిన గ్రౌండింగ్ ప్రక్రియ ఆగిపోయినది.ఎన్నికల కోడ్ ముగిసి నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినది.ఐనా మాకు రావాల్సిన దళిత బంధు నిధులను రీలిజ్ చేయలేదన్నారు..కావునా నిధులను మంజూరు చేయుటకు వేగవంతం గా గ్రౌండ్ చేసి జీవనోపాధి పొందుటకు అవకాశం కల్పించి నిధులు విడుదల చేయాలని కోరారు.

***దళిత బంధు పథకం విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలి***

***పందుల సైదులు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు***

డిసెంబర్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆరోగ్యశ్రీ లాంటి సంక్షేమ పథకాలు ఏ విధంగా అయితే కొనసాగిస్తుందో అదే తరహాలో దళిత బంధు పథకాన్ని కూడా అమలు చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక పథకాలను కొనసాగిస్తూ ఒక దళిత బంధు పథకం విషయమంలో ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో స్పష్టం చేయాలన్నారు. దళిత బంధు పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులు ఆర్థికంగా పురోభివృద్ధి చెందడానికి ఎన్నో ఆశలు పెట్టుకున్నారని వారి ఆశలను అగ్గిపాలు చేయకుండా ఎక్కడనైతే ప్రక్రియ ఆగిపోయిందో అక్కడనుండి పున ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు 12 లక్షల రూపాయలను దళిత బంధు లబ్ధిదారులకు మంజూరు చేసి వారి ఆదరాభిమానాలను పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం స్పందించని యెడల దళిత బహుజన సామాజిక ప్రజా సంఘాలను కలుపుకొని దళిత బంధు బాధితుల ఉద్యమాన్ని రాష్ట్రస్థాయి ఉద్యమంగా మలుచుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మామిడి రమేష్,ఏర్పుల నరెంధర్, పోతేపాక నవీన్ బడుపుల శంకర్ మామిడి యాకూబ్ అద్దంకి రవీందర్ రాచకొండ గణేష్, మాచర్ల వెంకట్, ఈర్ల కిరణ్, దేగాల ఏలీష, మాగి రవి, పులిగిల్ల శంకర్,పనికర కమలాకర్,గుండ్లపల్లీ రవి, బందేల ఉదయ, తోటకూరి వంశీ, నక్క నరేష్,రావీ దావీదు, ఆంజనేయులు, దేవరకొండ శ్రీనివాస్,మాచర్ల అంజయ్య, సైదులు,సురేష్,యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు

# పాశం భాస్కర్‌ను సన్మానించిన రమనగోని శంకర్



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : నూతనంగా ఎన్నికైన బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్‌ను యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రమనగోని శంకర్, శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో భాజపా చౌటుప్పల్ మున్సిపాలిటీ అధ్యక్షులు ఉడుగు వెంకటేష్ గౌడ్, భాజపా చౌటుప్పల్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, నాయకులు దాసోజు బిక్షమాచారి, బత్తుల జంగయ్య గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గోశిక పురుషోత్తం, ఎల్లంకి పాండు, బడుగు కృష్ణ, పర్నే శ్రీనివాస్ రెడ్డి, ఉడుగు శ్రీశైలం, దాసోజు వెంకటాచారి, కాసుల వెంకటేశం కడివేరు పాండు, సందగళ్ళ కిరణ్, ఎర్ర కృష్ణయ్య, నరహరి, శివప్రసాద్, లింగస్వామి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పురపాలక పరిధి తంగడపల్లి 15వ వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణాలకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మ వెంకటయ్య, ఆలె నాగరాజు, అంతటి విజయలక్ష్మి బాలరాజు గౌడ్,నాయకులు రావుల స్వామి, ఊదరి సురేష్, బొజ్జ బుచ్చయ్య, అంతటి విష్ణు, గ్యార కృష్ణ, ఊదరి మహేష్, ఇప్ప రాములు, ఊదరి చంద్రయ్య, శరత్, యాదయ్య, శామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి, ఇప్ప వెంకటేశం, గడ్డం నాగరత్నం పాల్గొన్నారు.

# ఈ నెల 20,21 ఓటు హక్కు నమోదు స్పెషల్ క్యాంపైన్ డే

చిట్యాల, మేజర్‌న్యూస్ : 18 సం.నిండిన యువతీ యువకులు ఓటు హక్కు లేని వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చిరునామా తదితర సవరణల కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఈనెల 20 నుండి 21 వరకు స్పెషల్ క్యాంపైన్ డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు బూత్ లెవెల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటారు ఓటర్ నమోదుకు ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రానికి మార్పులు సవరణలు ఇతర అభ్యంతరాలపై దరఖాస్తు స్వీకరించబడును ఈ అవకాశాన్ని 18 సం. నిండిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల తహసిల్దార్ దశరథ నాయక్ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే సామేల్‌ను కలిసిన పిఏసిఎస్ చైర్మన్



నూతనకల్, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను మండల కేంద్రానికి చెందిన మండల పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను గురించి వివరించి వారి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే స్పందించి మండల అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

# భువనగిరి పార్లమెంట్ స్థానాన్ని బీసీలకు కేటాయించాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : 2024లో జరగబోయే భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున బీసీ సామాజిక వర్గానికి చెందినవారికి సీటు కేటాయించాలని బీసీ సంఘం జిల్లా నాయకులు జటంగి సతీష్ యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు బిసి నేతైన దూదిమెట్ల బాలరాజు యాదవ్ కు భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సీటును కేటాయించాలని బీసీ వర్గాల తరపున బిఆర్ఎస్ పార్టీని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుల వీరు యాదవ్, ఎల్లముల పరమేష్, భూతం ప్రశాంత్, బెజ్జంగి సతీష్, చౌగాని శీను గౌడ్, నవీన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే అభిమాని

నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేల్ భారీ మెజార్టీతో గెలిస్తే అయ్యప్ప స్వామి దగ్గర మొక్కు మొక్కు తీర్చుకుంటానని అయ్యప్ప స్వామికి మొక్కిన కాంగ్రెస్ నాయకులు సామేల్ అభిమాని పాల్వాయి నాగరాజు శబరిలో మొక్కు తీర్చుకొని శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో అయ్యప్ప ప్రసాదాన్ని, పుష్పగుచ్ఛాన్ని అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.అయ్యప్ప ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజల అభిమానాన్ని ఎమ్మెల్యే పొందాలని కోరినట్లు వారు తెలిపారు.



### రాహుల్ గాంధీ యాత్రకు గుర్తుగా

## స్టిక్కర్‌ను కారుకు అతికించిన ఎమ్మెల్యే కుంభం



భువనగిరిటౌన్, మేజర్‌న్యూస్ : రాహుల్ గాంధీ చెపట్టిన రెండ యాత్రకు సంఘీ భావంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తన కారుకు స్టిక్కర్‌ను అతికించి మద్దతు తెల్పారు.

## నూతన బిజెపి జిల్లా అధ్యక్షునికి ఘన సన్మానం



వలిగొండ, మేజర్‌న్యూస్ : నూతనంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికయిన పాశం భాస్కర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని డీఎస్ ఇంటర్నెట్ సెంటర్‌లో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కు ముందుండి కృషి చేస్తా అని తెలిపారు. పార్టీ తనపై నమ్మకం ఉంచినందున పార్టీ కోసం ఆహర్నిశలుకృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రాచకొండ కృష్ణ, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మంద నరసింహ, బచ్చు శ్రీనివాస్ గుప్తా, బంధారపు రాములు, బీజేవైఎం మండల అధ్యక్షుడు రేగురి అమరేందర్, సీనియర్ నాయకులు సీలోజు శ్రీరాములు, బిక్షపతి, కొత్త రామచందర్, మాటూరి శివ, బుంగమట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

### ఎమ్మెల్యే పద్మావతి

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పద్మావతి ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు అమరబోయిన వెంకటరత్నం, మాతంగి ప్రభాకర్ రావు, బొడ్డు హుస్సేన్, సూరేపల్లి దేవుడు, రువ్వా సంజీవ్ పవన్ కుమార్, వెంకయ్య, పి వెంకటేశ్వర్లు, ఎన్.సుధాకర్, పి.అంకులయ్య, రమేష్, సుందర్ రావు, పూర్ణచందర్ రావు పాల్గొన్నారు.



### వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రవల్ల

# దేశ ప్రజలకు ఎంతో ప్రయోజనం

### కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే




హాలియా, మేజర్‌న్యూస్ : కేంద్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర భారతదేశంలో ప్రధాని మోదీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలన్నీ దేశప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మంత్రి మహేంద్ర నాథ్ పాండే అన్నారు.శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా మండలం లోని పులిచర్ల గ్రామం లో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ సంకల్ప యాత్ర గిరిజనులు, ఆదివాసీల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రణాళికలు, చర్యలను వివరించేందుకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను రూపొందించబడిందని తెలిపారు.దీనిని నవంబర్ 15వ తేదీన ఆదివాసీ గౌరవ్ దివస్ సందర్భంగా ఏర్పాటు చేసి దేశ ప్రధాని నరేంద్ర మోదీయే జెండా ఊపి ప్రారంభించారన్నారు. మొదట ఈ కార్యక్రమానికి జార్ఖడ్‌లోని ఖుంటి జిల్లా వేదిక అయిందని ఆతరువాత వివిధ ప్రాంతాలకు విస్తరించేలా షెడ్యూల్‌ను రూపొందించామన్నారు.ఈ యాత్ర దేశంలోని 24రాష్ట్రాల్లోని 68 జిల్లాలతో పాటూ కేంద్రపాలిత ప్రాంతాల్లో సాగుతుందని దేశ వ్యాప్తంగా 8,500 పై చిలుకు గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. గడిచిన పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమాలను గ్రామస్థాయిలో వివరించేందుకు ప్రత్యేకంగా ఐదు ఐసీఈ వ్యాన్లను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ వ్యాన్‌లు జిల్లాల్లోని అన్ని గ్రామ పంచాయితీల్లో కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమాలపై ప్రచారాన్ని అందిస్తాయన్నారు.ఇప్పటికే జార్ఖడ్, ఉత్తరప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, నాగాలాండ్, మహారాష్ట్ర, జమ్మూకశ్మీర్, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఒడిశా, తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభమైందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తోస్తున్నా వీటిపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల లబ్ధి చేకూరడం లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చిన కారణంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. 5000 జాతీయరహదారులను క్రమ బద్ధికరించామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. దేశంలో అత్యదికంగా మరుగు దొడ్లు కట్టించామని తెలిపారు. ఏ రాష్టంలో లేని విదంగా ఒక తెలంగాణ లోనే అత్యదికంగా మరుగు దొడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తే కేసిఆర్ ప్రభుత్వం కాజేసిందని అన్నారు. అయోధ్యలో ఈ నెల 22న రామమందిరం ప్రంభోత్సవం ఉంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఎస్‌బిఐ బ్యాంకులో ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరిస్తునామని ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకుంటున్నామని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను కేసిఆర్ ప్రభుత్వం మాయ చేసిందని విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ హేమంత్,డి పిఆర్ ఓ శ్రీనివాస్, ఆర్డిఓ చిన్నయ్య, ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్ రెడ్డి,బీజేపి మాజీ జిల్లా అధ్యక్షులు కంకణాల శ్రీధర్ రెడ్డి, బీజేపి సాగర్ నియోజకవర్గ ఇంచార్జి నివేదిత రెడ్డి,ఎంపీడీఓ లక్ష్మి, ఎంపిఓ విజయకుమారి, ఎంఆర్ ఓ సరోజ, సర్పంచ్ సైదమ్మ, ఎంపిటీసి దేవసాని లక్ష్మి, బీజేపి మాజీ ఉపాధ్యాధ్యక్షులు సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ దాసయ్య పాల్గొన్నారు.

# మావోడే కావాలి మందులో డే కావాలి

### - మడిమ తిప్పని పోరాట యోధు డే కావాలి

### - ఎక్కడ విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది

### - కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు మావోడే కావాలి మందులోడే కావాలి, మడిమ తిప్పని పోరాట యోధుడే కావాలని అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించినారని అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన 81 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు. నిత్యము ప్రజలకు అందుబాటు లో ఉంటూ సాధ్యమైనంతవరకు ప్రజా సమస్యలను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి సహాయపడతానని హామీ ఇచ్చారు. విద్య ఉన్న చోటనే అభివృద్ధి జరుగుతుందని విద్యపై తనకు మమకారం ఎక్కువ అని విద్యాభివృద్ధికై కృషి చేస్తానని అన్నారు. ఇటీవల కస్తూరి పాఠశాలలో ఉన్న విద్యార్థుల యొక్క సమస్యలను తన దృష్టికి తీసుకురాగా వెంటనే డీఈఓ కు చెప్పి పరిష్కరించడం జరిగిందని తెలిపినారు. ఇప్పటివరకు దాదాపు 100 మంది బడి ఈడున్న పేద పిల్లలను వివిధ పాఠశాలలో, హాస్టల్లో చేర్పించడం జరిగిందని అన్నారు. నాకు ఏ పదవి లేనప్పు డే ఒక రెసిడెన్షియల్ పాఠశాలలోని గోడకూలితే తన సొంత 30 వేల రూపాయల ఖర్చుతో కూడిన గోడ నిర్మాణానికి తోడ్పడిన విధానాన్ని తెలిపినారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయనున్నాడని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలనే నియమాన్ని అమలు చేయనున్నట్లు తెలిపినారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజలకు 6 గ్యారెంటీలను ఇవ్వడం జరిగిందని వానిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం 100 రోజులలో అమలు చేయనున్నట్లు తెలిపినారు. కార్యక్రమంలో తహసిల్దార్ యాదగిరి రెడ్డి, ఎంపీపీ గుండ గాని కవితా రాములు గౌడ్, ఎంపీడీవో భీమ్ సింగ్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, సర్పంచ్ మిట్ట గడుపుల అనూకు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి పెద్ద బోయిన అజయ్, కొండ రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



**నల్లగొండ జిల్లా బీజేపి అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా పాతబస్తీలోని సంతోషి మతా దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందుతున్న డా” నాగం వర్షిత్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

